మెట్రో తెలుగు డైలీ
కరీంనగర్ సోమవారం 21-07-2025



# ఆర్డినెన్స్ పై తర్జనభర్జన





హైదరాబాద్, మెట్రో న్యూస్

పదవీకాలం ముగిసి న గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు స్థానిక సం స్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు సమాయ త్తం అవుతుండగా, మరోవైపు రిజర్వేషన్లు పెంచుకు నే వెసులుబాటు కల్పించే ఆర్డినెన్‌కు గవర్నర్ నుంచి ఆమోదం లభిస్తుందా? లభించని పక్షంలో ఏ విధం గా ముందుకు వెళ్లాలనే అనే అంశంపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. రాష్ట్ర పరిధిలోని అంశం పై అయితే ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడం లాంఛనప్రాయమే. కానీ రిజర్వేషన్ల పెంపు అనేది కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన విధానపరమైన నిర్ణయం. పైగా ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇ చ్చిన తీర్పులకు లోబడి ఉండాలి. మరోవైపు రాష్ట్రం లో బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపిన విషయం తె లిసిందే. ఇటు గవర్నర్ ఆమోదానికి పంపించిన ఆర్డినెన్స్, రాష్ట్రపతికి పంపించిన బిల్లు రెండూ వేర్వేరు అయినప్పటికీ, ఈ రెండింటికి ఒకదానితో ఒకటి ముడిపడి ఉంది.ఇదే కారణంగా రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా దానితో ముడిపడి ఉన్న ఆర్డినెన్స్‌ను ఆమోదించే అధికారం తనకు ఉందా? లేదా? తెలియజేయాల్సిందిగా గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ న్యాయసలహా కోరారు. వారి సలహా మేరకే గవర్నర్ నిర్ణయం తీసుకుంటారని రాజ్‌భవన్ వర్గాల సమాచారం. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెంచే అధికారం కేంద్ర ప్రభుత్వం పరిధికి సంబంధించిందే కాకుండా ఈ అంశం రాజ్యాంగ సవరణతో కూడుకున్నది . ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకునే గతంలో ఒక సందర్భంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడ గమనార్హం. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెంచే అం శం కేంద్ర ప్రభుత్వ పరిధికి సంబంధించింది కావడంతో తమ ప్రతిపాదనకు కేం ద్రం ఆమోదం తెలపని పక్షంలో, తాము ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి పార్టీ పరంగా బీసీలకు 42శాతం అవకాశం కల్పిస్తామనివ్యాఖ్యానించారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా గత బీఆర్ఎ స్ ప్రభుత్వం చట్టసవరణ చేసి సీలింగ్ విధించింది. ఆ సీలింగ్ ఎత్తివేసేందుకు చట్టసవరణకు అవకాశం కల్పించే విధంగా రూపొందించిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపని పక్షంలో గత ప్రభుత్వంలో ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించడమా? లేక మరేదైనా ప్రత్యామ్నాయం ఉందా? అనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతుంది. దీంతో ఈ ఆర్డినెన్స్ పై గవర్నర్ నిర్ణయం ఏ విధంగా ఉండబోతుందనేది ఇటు అధికారం పక్షంలోనే కాకుండా ప్రతిపక్ష పార్టీలలో ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ తాము కోరుకున్న విధంగా ఈ ఆర్డినెన్స్ ముసాయిదాకు గవర్నర్ ఆమోదం లభిస్తే వెంటనే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేసుకుంటోంది. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదించినా, ఆమోదించకపోయినా హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెలాఖరుకల్లా పంచాయతీ ఎన్నికలు నిర్వహించక తప్పదు.

## ముందు పంచాయతీనా? ఎంపిటిసి, జడ్పీటిసినా?

రిజర్వేషన్లపై స్పష్టత రాకపోవడంతో ఏడాదిన్నరగా గ్రామపంచాయతీలు, ఏడాది కాలంగా జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ఆర్డినెన్స్‌కు ఆమోదం లభిస్తే పంచాయతీలకు,మండల, జిల్లా పరిషత్‌లకు, రిజర్వేషన్లు ఖరారైతే బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతంతో పాటు వీటిలోమహిళలకు 50 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. గతంలో కూడా ఇదే విధంగా జరగడంతో దీంట్లో మార్పునకు అవకాశం లేకపోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు రాష్ట్రం యూనిట్‌గా, జడ్పీటీసీ, ఎంపీపీలకు జిల్లా యూనిట్‌గా, సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గ్రామం యూనిట్‌గా నిర్ణయించి రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయానికి వచ్చిందని ఆ దిశగానే ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తోన్నట్టు పంచాయతీరాజ్ శాఖ అధికార వర్గాల



# బోనమెత్తిన భాగ్యనగరం



**హైదరాబాద్ :మెట్రో న్యూస్**

భాగ్యనగరం బోనమెత్తింది. బోనాల జాతరతో సందడిగా మారింది. హైదరాబాద్ మహా నగర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా సాగింది. అమ్మవారి ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు బోనాలతో బారులు తీరారు. ఆదివారం సెలవు దినం కావడంతో నగరంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

### ఘనంగా లాల్‌దర్వాజా మహాకాళి బోనాలు

హైదరాబాద్ లోని లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారి బోనాల జాతర ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారికి కుమ్మరి బోనం సమర్పించారు. ఆలయం వద్ద నాలుగు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బోనాలు తెచ్చేవారి కోసం ప్రత్యేక క్యూలైన్ అం దుబాటులో ఉంచారు. 1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్‌తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 2 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. అమ్మవారిని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ బీఆర్‌నాయుడు దర్శించుకున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ఆలయానికి వచ్చారు.

### మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కిషన్‌రెడ్డి

బోనాల ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేటలోని మహాకాళి ఆలయంలో బోనాల జాతర ఆదివారం ప్రారంభమైంది. ఈ ఆలయాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వారిని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. అలాగే, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

### మహంకాళేశ్వర దేవాలయంలో ఈటెల పూజలు

బోనాల సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆలంమండి శ్రీశ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు. అలాగే ఉప్పుగూడ శ్రీ మహంకాళి దేవాలయం, గౌలిపుర పటేల్ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో , శ్రీ మాతా నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాలతో పాటు సుల్తాన్‌షాహి శ్రీ జగదాంబ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మురళి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్ , మహిపాల్ రెడ్డి , సూరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### ఉప్పుగూడలో పట్టు వస్త్రాలు సమర్పించిన గుత్తా

ఆషాడ మాస బోనాల సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని , ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని , సంతోషంగా ఉండాలని, ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , స్థానిక నేతలు, ఆలయ కమిటీ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు.

### మహాకాలేశ్వర ఆలయంలో బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

ఆషాఢ మాస బోనాల వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని చార్మినార్ పరిధిలోని మీరాలం మండి శ్రీ మహాకాలేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ ప్రజ ల సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అలాగే లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించారు. అలియబాద్ దర్బార్ మైసమ్మ దేవాలయంలో కూడా కవిత బంగారు బోనం సమర్పించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఆషాఢ మాస బోనాల వేడుకలు జూన్ 26న గోల్కొండ కోటలోని శ్రీ జగదంబిక అమ్మవారి ఆలయంలోబంగారు బోనంతో ప్రారంభమై జూలై 24న చివరగా లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి బోనాలతో ముగియనున్నాయి. కాగా శివారు ప్రాంతాల్లో మాత్ర శ్రావణమాసం వరకు ఈ బోనాల పండుగను జరుపుకుంటారు.బోనాల పండుగ సందర్భంగా నగరంలోని ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని ప్రముఖ సినీ నటి నిధి అగర్వా ల్ సందర్శించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్ర త్యేక పూజలు చేశా రు. జులై 24న ఆమె నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల ఉండటంతో అ మ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి హీరోయిన్‌గా నటిస్తోంది.

# దేవాలయాల అభివృద్ధికి రూ.1,290 కోట్లు

హైదరాబాద్, మెట్రోన్యూస్

రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం 20 కోట్ల రూపాయల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఆదివారం లాల్ దర్వాజా బోనాల ఉత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి అని, ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకందరికీ తెలిసిందే.గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికింద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న సింహవాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని, అత్యంత ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొనసాగడం ఆనందదాయకం అన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారని, ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోందని చెప్పారు. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలని క్షేమంగా సుభిక్షంగా చూడాలని, ఈ సమాజాన్ని, భక్తులను, మానవాళిని నీ చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. లాల్ దర్వాజాలో వెలసిన సింహ వాహిని మహంకాళి అమ్మవారి చల్లని చూపులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరికీ తరఫున అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్న విషయాన్ని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో మహంకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.



# జూరాల 19 గేట్లు ఎత్తివేత

**జూరాల, మెట్రోన్యూస్**

కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతోంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ జలాశయాల నుంచి భారీగా వరద వస్తుండడంతో అధికారులు ప్రాజెక్టు 19 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఆదివారం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.07 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తోంది. అందులో స్పిల్ వే ద్వారా 74,081 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,464 క్యూసెక్కులు వరద నీటిని వినియోగిస్తున్నారు. దీంతో పాటు ఆయకట్టుపై ఆధారపడిన నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు,కుడి, ఎడమ కాలువలకు భీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.360 మీటర్లు ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టిఎంసిలకు గాను ఇప్పుడు 7.389 టిఎంసిల నీరు నిల్వ ఉంది. కాగా, ఓ వైపు కృష్ణానదికి వరద జోరు కొనసాగుతుండగా మరోవైపు వరద జోరును తిలకించడానికి సందర్శకుల తాకిడి పెరిగింది.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించిన కలెక్టర్**



**కరీంనగర్, మెట్రో న్యూస్**

తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా తంతు జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బోనాలు ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి, ఘనమైన చరిత్రకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఇంటిలోనూ బోనాల సంబరాలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ జీవన విధానం ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

